# <u>పత్రికా ప్రకటన</u>

**తేది. 14.06.2018.**

## <u>స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి 32 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు స్నాచింగ్‌కు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.14.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలా చారి వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఇద్దరు నిందితులు నిందితులు విజయవాడ నగరంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో, నెహ్రూబొమ్మ సెంటర్ వద్ద ఒక మహిళ మెడలోని బంగారు నానుతాడును తెంచుకుని పారిపోయినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగతనానికి పాల్పడిని 32 గ్రాముల బంగారు నానుతాడు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన స్నాచింగ్ నిందితుల వివరాలు :</u>**

1) విజయవాడ, మాచవరండౌన్‌కు చెందిన కలతోటి పవన్(20) **(పాత నేరస్థుడు-చైన్‌స్నాచింగ్)**

2) విజయవాడ, మాచవరండౌన్‌కు చెందిన కండవల్లి నవీన్(19) **(చైన్‌స్నాచింగ్)**

పై నిందితులు ఇద్దరు స్నేహితులు, వీరిలో కలతోటి పవన్ గతంలో విజయవడ నగర్‌లోని వివిధ పోలీస్టేషన్ పరిధిలో దొంగతనం కేసులలో అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి తన వ్యసనాలకు పైయింట్ పని చేయగా వచ్చిన సంపాదన సరిపోగా ఈ క్రమంలో తన పాత నేర ప్రవృత్తిని మానక మరలా తన స్నేహితుడు అయిన కండవల్లి నవీన్‌తో కలసి ది.10.05.2018వ తేది ఉదయం సమయంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ఒక మహిళ ఆటోకోసం నిలుచుని ఉండగా వీరిద్దరూ కలసి ఒక బైకుపై వెళ్ళి ఆ మహిళ మెడలోని బంగారు నానుతాడును లాక్కుని బైకుపై పారిపోవడం జరిగింది. జరిగిన స్నాచింగ్ దొంగతనానికి సంబంధించి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఆ కేసును అప్పగించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.14.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు చైన్‌స్నాచర్‌లను అరెస్ట్ చేసి, చోరీ చేసిన 32 గ్రాముల బంగారు నానుతాడును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--